# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం
04.03.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ఇరాన్‌తో యుద్ధం.. అమెరికా అసలు లక్ష్యం అదే?



»3లో..

## త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ



- ఎంపిక కోసం కసరత్తు నడుస్తోంది
- రాజ్యసభ రేస్‌లో నలుగురు బీసీ నేతలు
- ఒకరికా? ఇద్దరికా? క్లారిటీ ఇస్తాం
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ రేస్‌లో లేరు
- లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

4లో..

## 6నుంచి జూన్12 వరకు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### జనం ముంగిటకు సర్కార్

- అయిదు దశల్లో 99 రోజుల పాటు కార్యక్రమం
- యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసిన ప్రణాళిక శాఖ
- కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్

ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తున్నది



కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్ర మాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, కార్పొరేటర్లు, మేయర్లు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలని ఆదేశిం చారు. స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు సీఎం. రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు వెల్లడించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు.

### ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలి

9లో..

- »స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి
- »సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన చేపట్టాలి
- »భూసార పరీక్షలు చేసి రైతులకు సరైన పంటలపై మార్గదర్శనం ఇవ్వాలి
- »రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తాం
- »కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

## 18 నిమిషాలపాటు చంద్రగ్రహణం

### తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన ఆలయాల మూసివేత



9లో..

# ఎవరిదో ఫైనల్ బెర్త్?

నేడే న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తొలి సెమీస్

అజేయంగా సఫారీలు

స్పిన్‌నే నమ్ముకున్న కివీస్

కోల్‌కతాలో రసవత్తర పోరుకు రంగం సిద్ధం

రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో





9లో..

# రైతుబంధు ఏది రేవంత్?

### మార్చి మూడు దాటినా రాలేదు?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, మార్చి 3 :** రైతుబంధు నిధుల విడుదలలో జాప్యంపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంగళ వారం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి తీరును తూర్పారబట్టారు. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే రైతులకు మేలు జరుగు తుందని నమ్మబలికి, ఇప్పుడు రైతులను నట్టేట ముంచుతున్నారని విమర్శించా రు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏడాదికి మూడు పంటలకు రైతుబంధు వేయాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి, నేడు అధికా రంలోకి వచ్చాక కనీసం ఒక పంటకు కూడా సాయం అందిస్తలేడు' అని మండి పడ్డారు. డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరాల్సిన రైతుబంధు నిధులు, మార్చి మూడో తారీఖు వచ్చినా రూపాయి కూడా విడుదల కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధుకు ఈ రాబందు కాం గ్రెస్ మంగళం పాడుతుందని కేసీఆర్ ము ందే హెచ్చరించారని, ఆయన మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని పేరొన్నారు. తెలంగాణ రైతాంగం మేలోవాలని, కాం



గ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గమ నించాలని పిలుపునిచ్చారు. ఈ మోస పూరిత పాలనను నిలదీయాల్సిన సమ యం వచ్చిందని పేర్కొన్నారు.

# ఫిరాయింపులపై రేపు తుది విచారణ

**హైదరాబాద్, మార్చి 3 :**

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు సంబంధించి దాఖ లైన అనర్హత పిటిషన్లపై విచారణ కీలక దశకు చేరుకున్నది. భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్‌గా వ్య వహరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట గురువారం తుది విచారణ జరుగనున్నది. ఫిరాయిం పు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబం ధించి తుది వాదనలు జరుగను న్నాయి. తొలుత ఉదయం 11 గంటలకు పిటిషనర్, కుత్బుల్లా పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్, రెస్పాండెంట్ కడియం శ్రీహరి మధ్య వాద ప్రతివాదనలు జరుగనున్నాయి. అనంతరం మధ్యాహ్నం 12 గం టలకు పిటిషనర్ హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి, రెస్పాండెంట్ దానం నాగేందర్ మధ్య వాదనలు జరుగనున్నాయి. ఆ తరువాత ఒంటిగంటకు పిటి షనర్ ఆలేటి మహేశ్వర్‌రెడ్డి, రెస్పాండెంట్ దానం నాగేందర్ తుది వాదనలు ఉంటాయి. ఈ విచారణలో భాగంగా ఉభయ పక్షాలవారు తమ తుది వాదనల ను వినిపించనున్నారు. కేవలం మౌఖిక వాదనలే కాకుండా, సంక్షి ప్తంగా లిఖితపూర్వక వివరణలను కూడా సమర్పించాలని స్పీకర్ కార్యాలయం స్పష్టంచేసింది. ఈ



విచారణ అనంతరం స్పీకర్ తన తుది నిర్ణయాన్ని వెలువరించే అవ కాశం ఉన్నది. ఇప్పటికే ఇరు పక్షాల న్యాయవాదులు క్రాస్ ఎగ్జా మినేషన్ కూడా పూర్తిచేశారు. పా ర్టీ ఫిరాయింపుల కేసులో గురువా రంలోగా ఇరువైపులా వాదనలు ముగించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో స్పీకర్ తుది విచారణ ను గురువారానికి వాయిదా వేస్తూ షెడ్యూల్ జారీ చేశారు.

# ముందున్నది అసలైన యుద్ధం

### మా వద్ద భారీగా ఆయుధాలున్నాయి..

వాటితో ఎన్నాళ్లయినా యుద్ధం చేయొచ్చు

ఇరాన్ దిగి వచ్చింది.. కానీ ఇప్పటికే ఆలస్యమైంది : ట్రంప్

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు..

ఇరాన్ కొత్త రక్షణ మంత్రి మృతి!

టెహ్రాన్, బుషెహర్ ఎయిర్‌పోర్టుల్లో విధ్వంసం

.. ఒక ప్రయాణికుల విమానం ధ్వంసం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం..

టెల్‌అవీవ్, సెంట్రల్ ఇజ్రాయెల్‌లో విధ్వంసం

12కు చేరిన మృతులు..

సౌదీలోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడులు

గల్ఫ్ దేశాల్లోని ఎంబసీలను మూసివేస్తున్న అమెరికా..

స్వదేశానికి సిబ్బంది తరలింపు

ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడుకొనేందుకు మద్దతిస్తాం: చైనా



10లో..

# చూడతరమా.. సింగరేణిలో చెత్త చిత్రాలు

**డంపు యార్డ్‌లను తలపిస్తున్న సింగరేణి కాలనీలు,**

**కంపు వాసనతో.. వింత రోగాలు ప్రబలే ప్రమాదం**

**ఏసి రూములకు అంకితమైన అధికారులు..ప్రమాదంలో ప్రజాజీవనం**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లాలో సింగరేణి ఏరియాగా.. పిలువబడే పట్టణం మందమర్రి .దీనికి తోడు.. ఈ ఏరియాను పర్యవేక్షించడానికి సింగరేణి జీఎం తో పాటు తదితర ముఖ్యమైన అధికారులు కొలువుదీరిన ఏసీ రూముల కార్యాలయం కళకళలాడుతూ.. కాలనీలకు కూతవేటు దూరంలో ఉన్నా.. కాలనీల కంపును పట్టించుకున్న నాధుడే లేడు అంటూ బోరున విలపిస్తున్నారు సింగరేణి కార్మిక కుటుంబాలు. పట్టణంలోని సింగరేణి కాలనీలన్నీ ఎక్కడపడితే అక్కడ చెత్తతో నిండి విచిత్రమైన మురుగు వాసనను వెదజల్లుతూ.. ప్రజల ఆరోగ్యాలు ప్రమాదపుట అంచున కొట్టు మిట్టాడుతున్నాయనడంలో సందేహం లేదు. అధికారులు మాత్రం కాలనీల చివరన చెత్తకుండీలను పెట్టించడం లేదు, చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకండని కాలనీవాసులకు అవగాహన కలిగించడం లేదు, అవగాహన రాహిత్యం- అధికారుల అలసత్వం కళ్ళకు కట్టినట్టు కనబడుతుందంటున్నారు పట్టణ ప్రజలు. ఇప్పటికైనా.. సింగరేణి అధికారులు ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ వహించి, ఇక్కడ- అక్కడ అనే సందేహం లేకుండా.. పట్టణంలో.. మీ పరిధిలోకి వచ్చే అన్ని సింగరేణి కాలనీలో పేరుకుపోతున్న చెత్తను వెంటనే తీసివేసి, ప్రమాదంలో పడబోతున్న ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సింగరేణి కార్మిక కుటుంబాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.





# ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**- అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**వాస్తవం:కాటారం**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యా లీ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ, వేట నిరోధం, అడవుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.వన్యప్రాణులు ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటంలో కీలకమని అధికారులు పేర్కొన్నారు. అక్రమ వేట, అటవీ నరికివేతలను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారి జే. స్వాతి, డిప్యూటీ రేంజర్లు సురేందర్, శ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ ఈ. అర్చనతో పాటు బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నారంలో అగ్నిప్రమాదం



**వాస్తవం : చెన్నూర్ అర్బన్**

అన్నారం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి తెప్పల సమ్మిరెడ్డికి చెందిన ఇల్లు పూర్తిగా కాలిబూడిదైనట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ఈ ఇంట్లో దూరికె శారదా (భర్త పోచన్న) అంజలి (భర్త సమ్మయ్య) అనే ఇద్దరు మహిళలు అద్దెకు ఉంటున్నారు. వీరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రమాదంలో సుమారు 6 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది.తిప్పల సమ్మిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ప్రాథమిక విచారణ ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దహనమై ఉంటుందని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

**- పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి**

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బావ్లు నాయక్ తండ గ్రామంలో గ్రామ సర్పంచ్ బాధవత్ అఖిల -అంజి నాయక్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు ,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి భూక్యరాంరెడ్డి మాట్లాడుతూ యువత, ప్రజలు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు పాడు చేసుకోవద్దని, చెడు అలవాట్లను దూరంగా ఉంచాలని, కానీ పెంచిన తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని, మనపై నమ్మకంతో జీవనం కొనసాగిస్తున్న భార్యలకు మంచి భర్తగా జీవనోపాధికి సంబంధించిన అవసరాలకు మనుగడకు కొనసాగించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారంతో పాటు, ఆర్థిక, ఆరోగ్య పరంగా నష్టపోతారన్నారు. అక్రమాలు జరిగితే ధైర్యంతో తక్షణమే మా పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి తోటి వారి జీవితాలు కాపాడిన వారు అవుతారని పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాదవత్ అఖిల- అంజి నాయక్, పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్, బసంత నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూతి శ్రీధర్ , గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.




# ఇరాన్‌తో యుద్ధం..

# అమెరికా అసలు లక్ష్యం అదే?



**ఇరాన్‌లో** నాయకత్వ మార్పే లక్ష్యంగా ఎలాంటి కవ్వింపు లేకపోయినా అమెరికా, ఇజ్రాయెల్ కూడబలుక్కుని యుద్ధానికి దిగాయి. బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లతో పాటు అనేక ఖరీదైన అత్యాధునిక ఆయుధాలతో దాడి చేసి ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టాయి. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పైన, చమురు సంపన్న గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాల మీద ఇరాన్ దాడులు చేసింది.

**యుద్ధం** తీవ్రతరమవుతూ మున్ముందు మరింత భారీ ప్రాణనష్టాన్నీ, ఆస్తి నష్టాన్నీ తెచ్చిపెట్టనుంది. విధ్వంస, బీభత్సాలను సృష్టించనుంది. కాల్పులు విరమించి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా పట్టించుకోని అమెరికా, ఇజ్రాయెల్.. సామ్రాజ్య విస్తరణ, ప్రపంచాధిపత్యం కోసమే ఆరాటపడుతున్నాయి.

**శాంతియుత** ప్రయోజనాలకు, పౌర విద్యుత్ అవసరాలకు మాత్రమే అణు ఇంధన శుద్ధి సామర్థ్యాన్ని సమకూర్చుకుంటున్నామని ఇరాన్ మొదటి నుంచీ చెబుతోంది. కానీ, ఈ ముసుగులో ఆ దేశం అణ్వస్త్ర తయారీకి కావాల్సిన యురేనియంను సిద్ధం చేస్తోందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్‌తో కలసి అమెరికా దాడికి దిగింది. కానీ, అమెరికా అసలు లక్ష్యం వేరు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పశ్చిమాసియాలోని చమురు నిల్వలే చోదక శక్తులు. ఆ నిల్వలను తమ గుప్పిట్లోకి తీసుకోవాలని అమెరికా లక్షిస్తున్నా, దానికి ఇరాన్ నుంచి గట్టి ప్రతిఘటన ఎదురవుతోంది. చమురు నిల్వలపై నియంత్రణ సాధించడం ద్వారా చైనా, ఇండియా, ఆగ్నేయాసియా, ఐరోపా వంటి ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలను అదుపు చేసి, తన ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని అమెరికా ఆశిస్తోంది. ముఖ్యంగా చైనా ఎదుగుదల వల్ల తన ప్రాధాన్యం తగ్గుతోందని అమెరికా గుర్తించింది. అందుకే ప్రపంచాధిపత్యం కోసం అమెరికా ప్రస్తుతం యుద్ధానికే ప్రాధాన్యమిస్తోంది. ఇజ్రాయెల్ దీనికి ఒక సాధనంగా ఉపయోగపడుతోంది.

**సయోధ్యకు సిద్ధమన్నప్పటికీ...**

ఇరాన్‌పై నిరుడు జూన్‌లో 12 రోజులపాటు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలసికట్టుగా దాడులు చేశాయి. దానికి ప్రతిగా ఇరాన్ అప్పట్లో ఇజ్రాయెల్‌లోని నాలుగు వందల స్థలాలపై క్షిపణి దాడులు చేసింది. అయినా ఆ యుద్ధంలో తాము గెలిచేశామనీ, ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇది అమెరికాలోని చమురు సంస్థలను కానీ, యూదు వర్గాన్ని కానీ సంతృప్తి పరచలేకపోయింది. పశ్చిమాసియా చమురు నిల్వలను పూర్తిగా తమ అదుపులోకి తెచ్చుకోవడమే ఈ వర్గాల లక్ష్యం.

ఇరాన్ మొదటి నుంచీ అణ్వాయుధాలను తయారు చేయబోమని స్థిరంగా చెబుతూనే ఉంది. ఈమేరకు సమగ్ర, సంయుక్త కార్యాచరణ ప్రణాళిక (జెసీపీవోఏ) ఒప్పందంపై సంతకం చేసింది కూడా. అయితే, ట్రంప్ 2018లో దీని నుంచి వైదొలగి గతంలో కన్నా కఠినమైన ఆంక్షలు విధించారు. అమెరికా పనిగట్టుకుని ఇరాన్ కరెన్సీ పతనమయ్యేట్లు చేయడం వల్ల అక్కడ నిరసనలు మిన్నంటాయని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్వయంగా చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను మరింత రెచ్చగొట్టడానికి అమెరికా రహస్యంగా వేల సంఖ్యలో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఇరాన్‌కు పంపిందని నేషనల్ ఎండోమెంట్ ఆఫ్ డెమోక్రసీ అధ్యక్షుడు అమెరికా కాంగ్రెస్ ముందు వెల్లడించారు.

**నిజానికి** ఇటీవల ఒమన్‌లో జరిగిన చర్చలు అణు ఇంధన శుద్ధిపై ఇరాన్ ఒక ఒప్పందానికి సిద్ధంగా ఉందని సూచించాయి. సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించడంతోనే ఇరాన్‌పై అమెరికా దండయాత్రకు దిగిందే తప్ప, చర్చలు స్తంభించిపోవడం వల్ల కాదని అర్థమవుతోంది. ఇరాన్ చమురు వనరులపై ఆర్థిక, రాజకీయ నియంత్రణ సాధించాలని అమెరికా భీష్మించింది. పశ్చిమాసియాలో తన బంటు అయిన ఇజ్రాయెల్ ఆధిపత్యాన్ని ఇరాన్ అంగీకరించకపోవడం అమెరికాకు నచ్చలేదు. అందుకే సంధికి సిద్ధమంటున్నా ఇరాన్‌పై దాడి చేసింది.

**అగ్రరాజ్యానికి అదొక వ్యసనం!**

పశ్చిమ ఆసియాలో తానే ప్రబల శక్తిగా నిలవాలని ఇజ్రాయెల్ చూస్తోంది. తాను కోల్పోతున్న ఏకధ్రువ ఆధిపత్యాన్ని ఎలాగైనాసరే నిలబెట్టుకోవాలని అమెరికా లక్షిస్తోంది. ఆ లక్ష్యసాధనకే చమురు నిల్వలపైన, చమురు ఉత్పత్తి దేశాల సంఘం ఒపెక్ ప్లస్ మీద నియంత్రణ సాధించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దానికి ఇరాన్ పెద్ద అడ్డంకిగా మారింది. ఇరాన్‌లో 1953లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మహమ్మద్ మొసాడెఫ్ చమురు సంస్థలను జాతీయం చేశారు. అప్పుడు అమెరికా ఆయనను అధికారం నుంచి కూలదోసింది. తాను చెప్పినట్లు వినే రాజు రెజా పహ్లవీని సింహాసనంపై కూర్చోపెట్టింది. ఆ నిరంకుశ రాజరిక పాలనకు వ్యతిరేకంగా 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది.

**ఇలా** ఇరాన్ నిరంతరం అమెరికా సామ్రాజ్యవాదాన్నీ, ఇజ్రాయెల్ జియోనిస్టు ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూనే ఉంది. కానీ, పశ్చిమాసియాలోని సున్నీ రాజ్యాలతో షియా దేశమైన ఇరాన్‌కు వైరుధ్యం ఉండటంతో ఒంటరిపోరు సాగించాల్సి వస్తోంది. చమురు సంపన్న గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్‌లు సున్నీ శాఖకు చెందినవి. వాటిలో అనేకం ఇజ్రాయెల్‌తో సయోధ్యకు ఉద్దేశించిన అబ్రహామ్ ఒప్పందాలపై అమెరికా ప్రోద్బలం వల్ల సంతకాలు చేశాయి కూడా. రష్యా, చైనాలు ఇరాన్‌కు రక్షణ, క్షిపణి సాంకేతికతలను అందిస్తున్నాయి. కానీ, ఏళ్ల తరబడిగా అమెరికా ఆర్థిక ఆంక్షలకు గురవుతున్న ఇరాన్ అగ్రరాజ్యాన్ని ఎదిరించగల స్థితిలో లేదు.

**ఆర్థికంగా**, సైనికంగా స్వతంత్ర పంథాను అనుసరిస్తూ తమకు లొంగని దేశాలను (ఇరాక్, సిరియా, లిబియా, లెబనాన్) నాశనం చేయడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ఉమ్మడి వ్యూహం. అమెరికా యుద్ధానికీ, పెత్తనం చలాయింపునకూ అలవాటు పడింది. ఆధిపత్యం దానికి వ్యసనమైపోయింది. అధునాతన ఆయుధాలు, కృత్రిమ మేధ (ఏఐ) అమెరికా ఆధిపత్య కాంక్షకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రపంచం నిరసిస్తున్నా.. అంత మాత్రానికే శాంతి, అంతర్జాతీయ చట్టాల పట్ల నిబద్ధత తిరిగి వస్తాయని ఆశించలేం. అమెరికా సామ్రాజ్యవాదం ధోరణిలో మార్పు వచ్చే వరకు ఈ యుద్ధం, ప్రతిఘటనల చక్రం కొనసాగుతూనే ఉంటుంది.



## ఖమేనీ మృతి..

## కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించిన సోనియా గాంధీ

**న్యూఢిల్లీ:** కేంద్ర సర్కారు వ్యవహార శైలిపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ  అసహనం వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీంనేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి కేసులో మోదీ ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడాన్ని సోనియా తప్పుపట్టారు. ఇరాన్ అంశంలో భారత్ ప్రదర్శించిన మౌనం తటస్థంగా ఉండడం కాదు అని, అది పరిత్యాగం చేసినట్లుగా ఉందని సోనియా ఆరోపించారు. భారతీయ విదేశాంగ విధానంపై విశ్వాసం కోల్పోయినట్లుగా ఉందని ఆమె అన్నారు. విదేశీ విధానం అంశంలో భారత్ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉన్నట్లు కూడా ఆమె చెప్పారు. అయితే రెండో దఫా బడ్జెట్ సమావేశాల కోసం పార్లమెంట్ ప్రారంభమైనప్పుడు.. భారత్ తీసుకున్న తన నిర్ణయం పట్ల చర్చ చేపట్టాలని సోనియా డిమాండ్ చేశారు.ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో సోనియా తన వ్యాసాన్ని ప్రచురించారు. ఆ వ్యాసంలో ఆమె ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఖమనీ మృతిచెందినట్లు మార్చి ఒకటో తేదీన ఇరాన్ ధ్రువీకరించిందని, వైమానిక దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోయారని, ఒకవైపు చర్చలు నిర్వహిస్తూనే మరో వైపు దేశ అధినేతను చంపడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఇలాంటి షాకింగ్ ఘటన జరిగినప్పుడు భారత్ వ్యవహ రించిన తీరు మరింత షాకింగ్‌గా ఉందని ఆమె అన్నారు. ఖమేనీ హత్య గురించి కానీ, ఇరాన్ సార్వ భౌమత్వాన్ని దెబ్బ తీసే అంశం గురించి కానీ భారత ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడాన్ని సోనియా ఖండించారు.



# రాజ్యసభకు నలుగురు బీసీ నేతల పోటీ

- ఒకరికా? ఇద్దరికా? క్లారిటీ ఇస్తాం
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ రేస్‌లో లేరు
- త్వరలో కొన్ని కార్పొరేషన్ పదవుల భర్తీ
- ఎంపిక కోసం కసరత్తు నడుస్తోంది
- లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మార్చి 3:**

రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ



మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



### గిరిజన గురుకుల బాలుర కళాశాలలో

# హోలీ సంబరాలు

**వాస్తవం : కాటారం**

కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే విద్యార్థులు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం మొత్తం రంగుల కాంతులతో కళకళలాడింది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి సంబరాల్లో పాల్గొని పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో హోలీ వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల్లో ఐక్యత, స్నేహ భావం పెంపొందించేలా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. మాధవి మాట్లాడుతూ... పండుగలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంతో పాటు పరస్పర అనుబంధాన్ని బలపరుస్తాయని తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులు పాల్గొనడంతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతీక హోలీ



### మండలంలో అంగరంగ వైభవంగా వేడుకలు..

**మార్కుక్:వాస్తవం :**

మండల పరిధిలోని 16 గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామాలన్నింటిలో రంగుల హోలీ వేడుకలు సందడిగా కొనసాగగా, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. హోలీ నినాదాలు, రంగుల పలకరింపులు, హర్షధ్వానాలతో మార్కుక్ మండలంలో పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంచి చెడుపై గెలిచే సంకేతంగా జరుపుకునే ఈ రంగుల పండుగ ప్రతి ఇంట ఆనందం నింపాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు, యువత ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో మండల అభివృద్ధికి మరింత కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కుక్ సర్పంచ్ రాణిమల్లేశం, ఉపసర్పంచ్ సాయిని మహేష్, బీఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### వేములవాడ

## డీఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.... ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విప్, వే ములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని శ్రీనివాసులు కలిసిగా పూలగుచ్ఛంతో స్వాగతించారు.

## అంకుశాపూర్‌లో అగ్ని ప్రమాదం

### గడ్డివాము దగ్ధం



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం అంకుశాపూర్ గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జనగామ రాజేష్‌కు చెందిన మూడు ఎకరాల గడ్డివాము పూర్తిగా మంటల్లో దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమయానికి ఫైర్ ఇంజన్ చేరుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. మూడు ఎకరాల గడ్డి పూర్తిగా కాలిపోవడంతో పశువులకు మేత కరువైందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.30 వేల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు.

### చంద్రగ్రహణం సందర్భంగా

# వేములవాడ ఆలయం మూసివేత

**వాస్తవం : వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రధాన ఆలయ ద్వారాలను మూసివేశారు. అయితే భక్తులు ఉదయం 4 గంటలకే ఆలయాలకు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, గ్రహణ సమయంలో ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలో ఏకాంతంగా శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి 7:30 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేసి, అనంతరం అర్చకులు ఏకాంత పూజలు నిర్వహించనున్నారు. గ్రహణం ముగిసిన తరువాత శుద్ధి కార్యక్రమాలు, సంప్రోక్షణ నిర్వహించి రాత్రి 7:30 గంటల తర్వాత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం , అనుబంధ ఆలయాలలో భక్తులకు తిరిగి దర్శనాలు ప్రారంభించనున్నట్లు దేవ స్థాన అధికారులు తెలిపారు.

# పక్కా ప్రణాళికతో చదివితే విజయం సొంతం

**విద్యార్థులకు వ్యక్తిగత వికాస నిపుణుడు శ్రీపాదరం సూచనలు**

**మార్కుక్: వాస్తవం :**

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే విజయం తమ సొంతమవుతుందని వ్యక్తిగత వికాస నిపుణుడు శ్రీపాదరం అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మార్కుక్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపొందించుకోవడంతో పాటు క్రమ శిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ విద్యార్థికి విద్యనే కాదు, జీవిత పాఠాలను కూడా నేర్పుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని తెలిపారు. సోషల్ మీడియా ఆకర్షణకు లోనుకాకుండా, సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం శ్రీపాదరాన్ని గ్రామ ఉప సర్పంచ్ సాయిసాయిని మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టెంట్, మైక్ వసతులు కల్పించిన ఉపసర్పంచ్ సాయిని మహేష్ సేవలను గుర్తు చేస్తూ సభలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ, మార్కుక్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు,వందన,పద్మారెడ్డి, రమణా రావు, రమేష్,బుచ్చయ్య, మాధవి,కవిత, ఫౌసియా,స్వామి,మునీర్‌నాయక్ పాల్గొన్నారు.




## వేములవాడలో
# కుక్కల దాడులు

**25 మందికి గాయాలు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారంతో స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. మంగళవారం ఉదయం వరకు జరిగిన ఘటనల్లో సుమారు 25 మందికి పైగా వ్యక్తులు గాయపడ్డారు. 22వ వార్డు పరిధిలోని బద్ది పోచమ్మ వీధి, అర్బన్ కాలనీ, సుభాష్ నగర్, ధోబి ఘాట్, మార్కెట్ ప్రాంతాల్లో కుక్కల దాడులు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. కుక్క కాటుకు గురైన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుక్కల బెడదలను నివారించాలని కోరుతున్నారు.



# జోగిపేటలో ఆనందంగా రంగుల హోలీ

**వాస్తవం : అందోల్**

హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు యువత రంగులలో మునిగిపోయారు. వేద పండితుల సూచన మేరకు ఒకరోజు ముందుగానే సాంప్రదాయ ప్రకారం కాముని దహనం చేశారు. అనంతరం మంగళవారం హోలీ జరుపుకున్నారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జోగిపేట పోలీసులు సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గస్తీ తిరుగుతూ బందోబస్తు చేశారు.

# సేవా కార్యక్రమాల్లో కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ ముద్దుబిడ్డ, ప్రస్తుత వేములవాడ పట్టణ 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ తన సేవా గుణంతో పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటున్నారు. ఇటీవల వేములవాడ కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయనకు మామిడిపల్లి గ్రామ మహిళల ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానించారు. గ్రామంలోని సీతారాముల ఆలయ ప్రాంగణంలో వెలిసిన చిన్నన్న - పెద్దన్న ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా రేకుల షెడ్డు నిర్మాణానికి బాలకృష్ణ తన సొంత నిధులతో ఆర్థిక సహకారం అందించారు. తన ఎదుగుదలకు కారణమైన గ్రామంపై మమకారంతో ఆయన చేసిన ఈ సేవలను గ్రామస్థులు కొనియాడారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామ బిడ్డ వేములవాడ రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చెప్యాలలో హోలీ సంబరాలు



**వాస్తవం : కొడిమ్యాల**

హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో మంగళవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు యువత రంగులలో మునిగిపోయారు. వేద పండితుల సూచన మేరకు సోమవారం సాంప్రదాయ ప్రకారం కాముని దహనం చేశారు. మంగళవారం హోలీ జరుపుకున్నారు. ఈ హోలీ సంబరాలలో పాల్గొన్నవారు గ్రామ మాజీ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ జీడిగె సాయికుమార్, ఎన్ .హెచ్ .ఆర్. సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు మందల గోపాల్ రెడ్డి, నాయకులు మానుపాటి శేఖర్ ,మొగిలి జలంధర్, మొగిలి మల్లేశం, మొగిలి వెంకటేష్, ఇటిక్యాల వెంకటేష్, బరిగే నరేష్, దయ్యాల మనోజ్ ,గుంటి మహేష్, దేశరాజు పల్లి మనోజ్, వడ్లకొండ మల్లేశం, యువకులు,పాల్గొన్నారు.

# గ్రామాల్లో అంగరంగ వైభవంగా వేడుకలు

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల పరిధిలోని 16 గ్రామాల్లో హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం టి టి ఎస్ అంతర్గం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల మధ్య హోలీ వేడుకలు సర్పంచ్ రవి నాయక్ నిర్వహించడం జరిగింది. గ్రామాలన్నింటిలో రంగుల హోలీ వేడుకలు సందడిగా కొనసాగగా, నాయకులు, ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. హోలీ నినాదాలు, రంగుల పలకరింపులు, హర్షధ్వానాలతో అంతర్గాం మండలం మండలంలో పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంచి చెడుపై గెలిచే సంకేతంగా జరుపుకునే ఈ రంగుల పండుగ ప్రతి ఇంట ఆనందం నింపాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లుతెలిపారు. వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు, యువత ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, గ్రామ అభివృద్ధికి మరింత కట్టుబడి పనిచేస్తానని ఆంబోతు రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంబోతు రవి నాయక్, యువతి, యువకులు, నాయకులు, గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం

# ఘనంగా హోలీ సంబరాలు

**జైపూర్ : వాస్తవం**

మండలంలోని పలు గ్రామాల్లో రంగుల పండుగ హోలీ ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు రంగులు, గులాల్‌లతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సందడి చేశారు. ముఖ్యంగా ఎస్టీపిపి ప్రాంగణంలో యువత హోలీ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రధాన వీధులు రంగుల మయంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించాయి.కొన్ని గ్రామాల్లో యువకుల సంఘాల ఆధ్వర్యంలో డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, యువత నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలకు మరింత జోష్ తెచ్చారు. మహిళలు పరస్పరం తిలకాలు పెట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దలు చిన్నారులకు మిఠాయిలు పంచుతూ ఆశీర్వదించారు.హోలీ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవాలయాల్లో భక్తులు ప్రార్థనలు చేశారు. స్నేహ భావం, ఐక్యతకు ప్రతీకగా భావించే ఈ పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జరుపుకోవడం విశేషంగా నిలి చింది.



మొత్తం మీద మండలంలో హోలీ సంబరాలు ప్రశాంతంగా, ఆనందోత్సాహాల నడుమ ముగిశాయి.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**- 43 ఏళ్ల మహిళకు విజయవంతమైన శస్త్రచికిత్స**
**- 24 వారాల పరిమాణంలో ఉన్న భారీ గర్భాశయ కణిత తొలగింపు**
**- మహిళలు లక్షణాలు నిర్లక్ష్యం చేయవద్దని సూచన**
**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన గర్భాశయ కణిత శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళ గర్భాశయంలో పెద్ద పరిమాణంలో కణితతో బాధపడుతూ ఆసుపత్రిని ఆశ్రయించారు. పరీక్షల్లో గర్భాశయ కండర గోడలలో పెరిగే ఫైబ్రాయిడ్ కణిత 13/11/10 సెంటీమీటర్ల పరిమాణంలో, సుమారు 24 వారాల గర్భ పరిమాణంతో ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. క్లిష్ట పరిస్థితుల్లో శస్త్రచికిత్స నిర్వహించి భారీ కణితను సురక్షితంగా తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ... గర్భాశయ ఫైబ్రాయిడ్లు కొన్నిసార్లు అధిక పరిమాణానికి పెరిగి అసాధారణ రుతుస్రావం, అధిక రక్తస్రావం, కడుపునొప్పి, రక్తహీనత, పొత్తికడుపు నిండిన భావన, తరచుగా మూత్ర విసర్జన, వెన్నునొప్పి, సంతానలేమి, గర్భస్రావాలు వంటి సమస్యలకు కారణమవుతాయని తెలిపారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా వైద్యులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సిబ్బంది సునీత, సునీల్, థియేటర్ సహాయకులు వెంకట్ రాజకుమార్, పి.రాజు, అస్ర, పేషంట్ కేర్ సిబ్బంది యాదమ్మ పాల్గొన్నారు.శస్త్ర చికిత్స అనంతరం రోగి కోలుకుంటుండగా కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



# సంపులో తేలిన యువకుడి మృతదేహం

**ప్రమాదమా?**

**అదుపుతప్పిన బైక్ కారణమా?**

**వాస్తవం:కాటారం**

మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన పోలం రాజేందర్ (21) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పోలీసుల కథనం ప్రకారం, రాజేందర్ మార్చి 1వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన హోండా షైన్ మోటార్ సైకిల్‌పై ఇంటి నుండి బయలుదేరాడు. అనంతరం అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై పలుచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. మార్చి 3వ తేదీ మంగళవారం తెల్లవారుజామున సుమారు 8 గంటల సమయంలో కాటారం జెన్‌కో కార్యాలయం సమీపంలోని వాటర్ సప్లై సంపులో రాజేందర్ మృతదేహం తేలియాడుతూ కనిపించింది. మృతుడి మేనమామ జంబుల బాపు మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.రాజేందర్ ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ నియంత్రణ కోల్పోయి సంపులో పడిపోయి ఉండవచ్చని, లేదా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలంలోనే మోటార్ సైకిల్ కూడా లభ్యమైంది.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి



దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ ఘటనతో సూరారం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఎదిగిన కొడుకు అకస్మాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు రోదనలు మిన్నంటించాయి. యువకుడి మృతి వార్త తెలిసి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలో దుఃఖఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా మా అనాథ వృద్ధాశ్రమంలో హోలీ సంబరాలు



**వాస్తవం : గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో మా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరితో కలిసి మంగళవారం రోజున హోలీ పండుగను ఆనందోత్సవాల నడుమ మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ జరుపుకున్నారు. అశేష అనుభవంతో నిండి పండిన వృద్ధులను హోలీ సంబరాల తో సంతోషపెట్టడానికి ఈ రంగుల హోలీని జరిపి వారి ఆనందాన్ని పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్ అన్నారు. అందరి జీవితాలలో చేరగని సంతోషాన్ని సంతృప్తిని నింపే హోలీ పండుగగా నిలవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# హోరెత్తిన హోలీ సంబరాలు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పురవీధులుగా ప్రజా ప్రతినిధులు, రాజకీయపక్ష నాయకులు, యువకులు, చిన్నారులు ఒకరినొకరు రంగులు చల్లుకొని సంబరాలు నిర్వహించారు. కామ దహనం అనంతరం నిర్వహించే రంగేళి సంబరాలు హోరెత్తాయి.మహిళలు హోలీ సంబరాల్లో రంగులు చల్లుకున్నారు.

# హోలీ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్



**వాస్తవం: వేములవాడ (ఆర్ సి )**

రంగుల పండుగగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వది నమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# నెంటూర్‌లో ముదిరాజ్ సంఘం ఏకగ్రీవ ఎన్నికలు

**- అధ్యక్షుడిగా లింగశేఖర్ ముదిరాజ్ ఎన్నిక**

**- రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న వర్గానికి ప్రత్యేక గుర్తింపు కోరుతూ విజ్ఞప్తి**

**- బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్**



**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం నెంటూర్ గ్రామం రామసాగర్‌పల్లిలో ముదిరాజ్ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. నూతన అధ్యక్షుడిగా లింగశేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా కిచ్చుగారి పాండు ముదిరాజ్ ఎన్నికయ్యారు. పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా నీరుడి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా లింగ ఆంజనేయులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామంలోని ముదిరాజ్ సభ్యులందరూ కలసి ఎలాంటి బయటి సహాయం లేకుండా పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన వర్గంగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వాలు ముదిరాజులను సరైన విధంగా గుర్తించలేదన్నారు. గ్రామంలో ముదిరాజ్ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ సంఘం సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా సంఘం తరఫున వెంటనే స్పందిస్తామని, ఐక్యతే బలం అని పేర్కొన్నారు. రాజకీయ భేదాలు పక్కన బెట్టి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు లింగ కిష్టయ్య ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు నీరుడి చంద్రం ముదిరాజ్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కిచ్చుగారి స్వామి ముదిరాజ్, పెద్దమ్మతల్లి ఆలయ మాజీ అధ్యక్షుడు, గ్రామ వార్డు సభ్యుడు కిచ్చుగారి రమేష్ ముదిరాజ్, నీరుడి బిక్షపతి ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ లింగ నాగరాజు ముదిరాజ్, కోశాధికారి జగ్గారి జానీ ముదిరాజ్, సభ్యులు జగ్గారి కుమార్ ముదిరాజ్, నీరుడి భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# మియాపూర్ మక్తలో విషాదం

**-ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య**

**వాస్తవం : శేరిలింగంపల్లి , మార్చి 03 :**

మియాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని మియాపూర్ మక్తలో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి (20) మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న పీజీ హాస్టల్‌లో నివాసముంటోంది. ఆమె గత ఒక సంవత్సరం నుంచి ఫస్ట్ హెల్త్ క్లినిక్‌లో విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. సోమవారం సోని విధులకు హాజరుకాక హాస్టల్ గదిలోనే ఉన్నట్లు తెలిసింది. ఆమెతో కలిసి ఉంటున్న స్నేహితులు ఉద్యోగాలకు వెళ్లి రాత్రి సుమారు 10 గంటల సమయంలో తిరిగి వచ్చారు. గది తలుపులు లోపల నుంచి గడియ పెట్టి ఉండగా, ఎంత పిలిచినా స్పందన లేకపోవడంతో అనుమానం కలిగింది. హాస్టల్ యాజమాన్యంతో కలిసి కిటికీ ద్వారా లోపల చూసినప్పుడు, సోని పైకప్పుకు ఉన్న ఉక్కు కడ్డీకి చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు బద్దలకొట్టి లోపలికి ప్రవేశించి ఆమెను కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం మేరకు, గత కొంతకాలంగా తన స్వగ్రామానికి చెందిన ఓ యువకుడితో ప్రేమ వ్యవహారం కొనసాగుతుండగా, వారి మధ్య తలెత్తిన వివాదాల కారణంగా



మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని అను మానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గమనిక: ఎవరైనా మానసిక ఆందోళనకు గురై ఉంటే, కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో మాట్లాడడం అవసరమైతే కౌన్సిలింగ్ సహాయం పొందడం మంచిది. జీవితానికి విలువ ఉంది అని పోలీసులు సూచిస్తున్నారు.

# వాకర్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ కేంద్రంలో మంగళవారం వాకర్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులందరు ఆనందోత్సాహాలతో రంగులు పూసుకుంటూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ క్రికెట్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుట్టం దేవరాజు మాట్లాడుతూ..... ప్రతిరోజు ఉదయాన్నే వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతిరోజు వాకింగ్ చేయడం ద్వారా శరీరం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో వాకర్స్ క్రికెట్



క్లబ్ అధ్యక్షులు మోటూరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు డాక్టర్ రమణ, ప్రధాన కార్యదర్శి మ్యాకల మనోజ్, జాయింట్ కార్యదర్శి బెజ్జంకి రవీందర్ ,ట్రెజరీ కవల్ల గోపి, క్రీడాకారులు తిరుపతి, శరత్ గోపాల్, రాజు, రమణారెడ్డి, అజయ్, ప్రశాంత్, మల్లేశం, సుధాకర్, సుధాకర్, రామకృష్ణ, విజయ్, సందీప్, నవీన్, అశోక్, శేఖర్ ,ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగుల కేళి హోలీ వేడుకల్లో యువత



**వాస్తవం : వేములవాడ ఆర్‌సి**

వేములవాడ నియోజకవర్గం చందుర్తి, వేములవాడ ,కోనరావు పేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామాల్లోని వీధులన్నీ రంగులమయంగా మారాయి. ముఖ్యంగా మహిళలు, యువకులు, చిన్నారులు, అత్యంత ఉత్సాహంతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, హోలీ పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు.వయసుతో సంబంధం లేకుండా చిన్నా, పెద్దా అందరూ కలిసి చిందులు వేస్తూ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. యువత నృత్యాలు చేస్తూ, సెల్ఫీలు దిగుతూ పండగ జ్ఞాపకాలను భద్రపరుచుకున్నారు.ప్రకృతి సిద్ధమైన రంగులను వాడుతూ, శాంతియుత వాతావరణంలో సోదరభావాన్ని చాటుతూ జరుపుకున్న ఈ హోలీ వేడుకలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## హెూళీ వేడుకల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు సోమవారం రాత్రి కామ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే జిల్లా ప్రజలందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ కె నాగేంద్రచారి, సిఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కమర్షియల్ టాక్స్ సీనియర్ ఇన్స్పెక్టర్ మృతి

**వాస్తవం: జైపూర్**



విధుల్లో భాగంగా తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వ హిస్తున్న కమర్షియల్ టాక్స్ సీనియర్ ఇన్స్పెక్టర్ అలపురి అనురాగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు జైపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.వివరాల ప్రకారం... మంచిర్యాల కమ ర్షియల్ టాక్స్ విభాగంలో సీనియర్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న అలపురి అనురాగ్, సీసీసీ నస్పూర్‌లోని టాంగోస్ కాలనీలో నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి ఇందారం ఎక్స్ రోడ్డు వద్ద సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తున్న సమ యంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.ఇందారం వైపు నుం చి వచ్చిన కారును అనుపమ్ కుమార్ అనే వ్యక్తి అతివేగం గా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి విధుల్లో ఉన్న అనురాగ్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో అనురాగ్ తలకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు.మృతుని తల్లి అలపురి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మల్లికార్జునస్వామి ఆశీస్సులు

# రామగుండం ప్రజలపై ఉండాలి

-రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్

**వాస్తవం: రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో జరుగుతున్న టువంటి కొమురవెల్లి మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా కొలిచే మల్లికార్జునస్వామి భక్తులకు కోరిక కోరగానే వరం ఇస్తాడని నమ్మకం భక్తులందరికీ ఉంది అందుకే ప్రతి ఏటా భక్తులు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామంలోని ఇతర ఇతర గ్రామాల నుండి కూడా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ని దర్శించుకోవడానికి రావడం జరుగుతుందని అక్కడ ఉన్నటువంటి ప్రజలు భక్తులు తెలపడం జరిగిందని తెలుసుకొని మేము కూడా మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వారి ఆశీస్సులు రామగుండం ప్రజలపై ఉండాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. అలాగే మట్టర్మూర్ కోమురన్న జాతర శ్రీ మల్లికార్జున స్వామి వారి విగ్రహాల ప్రతిష్టాపన లో, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఎటా ఎంతో ఘనంగా నిర్వహించే మట్టర్మూర్ కోమురన్న జాతరకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. మల్లికార్జున స్వామి వారి దేవాలయం నిర్మాణం చేయడం ఎంతో ఆనందంగా ఉందని రామగుండం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ జాతర కమిటీ అధ్య క్షులు వ్యవస్థాపకులు గోపు ఐలయ్య యాదవ్ ట్రాఫిక్ సిఐ రాజేశం, మాజీ సర్పంచ్ గోపు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా జిల్లా కార్యదర్శి నక్క రాజు కుమార్, మాజీ ఎంపిటిసి, గౌడ సంఘం అధ్యక్షులు కోల రామ్మూ ర్తి గౌడ్, మాజీ ఎంపీపీ గోపాల్ యా దవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**వాస్తవం, దౌల్తాబాద్, మార్చి 3:**

రంగుల పండుగ హోలీని దౌల్తాబాద్ మండలంలో ప్రజలు ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచే మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రంగుల సందడి నెలకొంది. చిన్నారులు, యువత రంగులు, నీటి పిచికారీలతో ఒకరినొకరు అలరించుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామాల్లో డీజే మ్యూజిక్ ఏర్పాటు చేసి యువత గుంపులుగా చేరి నృత్యాలు చేస్తూ సందడి చేశారు.యువతతో పాటు పెద్దలు కూడా రంగుల్లో తడిసి ముద్దయ్యారు.పెద్దలు చిన్నారులకు ఆశీస్సులు అందించి స్నేహభావంతో హోలీని ఆచరించారు. మండలంలో హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో, సౌభ్రాతృత్వ భావంతో, ఉత్సాహభరితంగా కొనసాగింది. రంగుల హరివిల్లు మధ్య ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**వాస్తవం, హుస్నాబాద్ :**

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హుస్నాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సుద్దాల జమున కుమారుడు సుద్దాల చందు ( 23) మంగళవారం అర్ధరాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పట్టణంలోని శాంతి నగర్‌లో నివాసం ఉంటున్న సుద్దాల చందు తండ్రి శ్రీహరి అనారోగ్యంతో గత ఐదు నెలల క్రితం చనిపోయాడు. అప్పటినుండి చందు తీవ్ర మనస్థాపానికి, ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడని స్థానికులు తెలిపారు. తల్లి నిద్రపోతున్న వేళ మంగళవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని , తల్లి తెల్లవారుజామున లేచి చూసేసరికి ఉరి వేసుకుని చనిపోయిన దృశ్యం కంటపడడంతో అరుపులు, కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు అక్కడికి చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తండ్రి మరణం నుండి కోలుకోక ముందే కుమారుడు కూడా చనిపోవడంతో



శాంతినగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. తల కొరివి పెట్టే ఒక్కగానొక్క కొడుకు చనిపోవడంతో తల్లి కన్నీటి పర్యంతమైంది. ఆమె దుఃఖానికి అంతేలేకుండా పోయింది.

## కార్మికులతో కలిసి హోలీ వేడుకల్లో మాజీ కార్పొరేటర్



**వాస్తవం : జూబ్లీహిల్స్.**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మంగళవారం హోలీ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు ఈసందర్భంగా వెల్దండ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిరోజు నగర వీధుల్ని శుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న పారిశుద్ధ్య( జిహెచ్ఎంసి) కార్మికుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. హోలీ పండుగ అనేది స్నేహభావం ఐక్యత సోదర భావానికి ప్రతీక అని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కళాధర్

- తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి:**

మూఢనమ్మకాల నిర్మూలన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గజ్వేల్ మండలం బెజుగం గ్రామానికి చెందిన నర్రా కళాధర్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని గొప్ప బాధ్యతగా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ పదవిని కల్పించిన సంఘం వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బైరి నరేష్, వ్యవస్థాపకురాలు, జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, బైరి అచ్చుత్ రాజ్, గోమాస సందీప్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన సంఘ కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్, పెరియర్ రామస్వామి చూపిన సమానత్వం, శాస్త్రీయ దృక్పథం ఆశయాలను రాజ్యాంగబద్ధంగా సమాజంలో విస్తరించేందుకు కట్టుబడి పనిచేస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమాజ పురోగతే లక్ష్యంగా



నిబద్ధత, నైతికత, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.

## 6నుంచి జూన్12 వరకు

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## జనం ముంగిటకు సర్కార్

- అయిదు దశల్లో 99 రోజుల పాటు కార్యక్రమం
- యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసిన ప్రణాళిక శాఖ
- కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్

ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తున్నది



కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్ర మాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, కార్పొరేటర్లు, మేయర్లు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలని ఆదేశిం చారు. స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు సీఎం. రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు వెల్లడించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు.

### ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలి

- »స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి
- »సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన చేపట్టాలి
- »భూసార పరీక్షలు చేసి రైతులకు సరైన పంటలపై మార్గదర్శనం ఇవ్వాలి
- »రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తాం
- »కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :** ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది.ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక నిర్వహించనున్నట్లు తెలిపింది. 10 వివిధ థీమ్‌లతో శాఖల వారీగా 99 రోజుల కార్యక్రమం ఉంటుందని వివరించింది.మొదటి థీమ్‌లో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశు భ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ , రెండవ థీమ్‌లో ఆరోగ్యం 3లో అరైవ్.. అలైవ్, 4లో సంక్షేమం , 5లో పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట, 6లో రైతు సంక్షేమం.. వ్యవసాయంపై కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.7లో విద్య, 8లో యువత.. క్రీడలు, 9లో మహిళలు , 10వ థీమ్‌లో పర్యావరణంపై సమావేశాలు జరుగుతాయని తెలిపారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు , 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని వివరించింది. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారు చేశామని వెల్లడించింది

**99 రోజుల కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలి**

కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, కార్పొరేటర్లు, మేయర్లు తప్పనిసరిగా భాగస్వాములవ్వాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగంపై గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు సీఎం. రైతులకు సోలార్ పంప్ సెట్లు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు వెల్లడించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీల సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎం రేవంత్ ఆదేశించారు. అన్ని సంక్షేమ పథకాలలో ఫేషియల్ రికగ్నిషన్ అమలు చేయాలని.. అనర్హులను తొలగించాలని దిశానిర్దేశం చేశారు. రవాణా శాఖ డేటా పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని.. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. రోడ్ల గుంతల సమాచారం కోసం ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయాలన్న సీఎం.. ఓఆర్ఆర్, సర్వీస్ రోడ్లపై చెత్త డంపింగ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్కూళ్లలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల బిల్లులు ప్రతి నెలా సమయానికి చెల్లించాలన్నారు. నగరాల్లో వర్కింగ్ ఉమెన్స్, బాయ్స్-గర్ల్స్ హాస్టళ్ల నమోదు, పర్యవేక్షణ ఉండాలన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో డ్రగ్స్, గంజాయి వినియోగంపై విద్యాసంస్థలు కఠినంగా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో సైకాలజిస్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.భూసార పరీక్షలు చేసి రైతులకు సరైన పంటలపై మార్గదర్శనం ఇవ్వాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. యూరియా యాప్ సులభీకరణ, నానో యూరియా ప్రయోజనాలపై క్షేత్ర స్థాయి ప్రదర్శనలు చేపట్టాలన్నారు. వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు సీఎం. జిల్లాల వారీగా పంటల వైవిధ్యంపై కలెక్టర్లు నివేదికలు సమర్పించాలన్నారు.

---

### 18 నిమిషాలపాటు

# చంద్రగ్రహణం

**తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన ఆలయాల మూసివేత**

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా హైదరాబాద్ వాసులకు చంద్రుడు కనువిందు చేశాడు. సాయం సంధ్యాసమ యంలో ఉత్తర భాగం ఎడమ వైపున కనిపించిన చంద్రుడు 18 (6.30 గంటల నుంచి 6.48 గంటల వరకు) నిమిషాలు ఎరుపు రంగులో ఆవిష్కృతం కావడంతో నగర వాసులు ఆసక్తిగా తిలకించారు. చాలా తక్కువ సమయం ఉత్తరభాగంలో కొంత భాగం కట్ అయినట్లు వచ్చిన దృశ్యాన్ని వీక్షించారు. ఉస్మానియా యూనివర్సిటీ, బిర్లా ప్లానిటోరియంలలో ఎరుపు వర్ణ గ్రహణాన్ని వీక్షించారు. మధ్యాహ్నం 2.13 గంటలకు తన బాహ్యనీడలో చంద్రుడు అడుగు పెట్టగా, మధ్యాహ్నం 3.20గంటల నుంచి 6.48గంటల వరకూ గ్రహణం కొనసాగింది. కాగా, చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలు మూత పడ్డాయి. గ్రహణం వీడిన తర్వాత అర్చకులు శాస్త్రోక్తంగా ఆలయాలను శుద్ధి చేశారు. నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిటలాడే తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం.. తెలంగాణలోని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి, భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం, వేములవాడలోని రాజరాజేశ్వరి ఆలయాల్లో అర్చకులు మంగళవారం వేకువ జామున సుప్రభాత సేవ, ఆరాదన, నివేదన, అభిషేకం, అర్చనల తర్వాత ఆలయాల ప్రధాన ద్వారాలు మూసివేశారు. గ్రహణం వీడిన తర్వాత ఆలయాల శుద్ధి, ప్రదోషపూజ, శాంతి హోమం, తర్వాత భక్తులకు అనుమతినిచ్చారు.

# ఎవరిదో ఫైనల్ బెర్త్?

**నేడే న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తొలి సెమీస్**

**అజేయంగా సఫారీలు**

**స్పిన్‌నే నమ్ముకున్న కివీస్**

**కోల్‌కతాలో రసవత్తర పోరుకు రంగం సిద్ధం**

**రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో**

**కోల్‌కతా:** సుమారు నెల రోజులుగా భారత్, శ్రీలంకలో జరుగుతున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ తుది దశకు చేరుకుంది. ఈ టోర్నీలో లీగ్, సూపర్-8 దశకు తెరపడగా ఇక మిగిలింది మూడు మ్యాచ్‌లే. 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్ సెమీస్‌కు అర్హత సాధించగా గ్రూప్-2 నుంచి ఇంగ్లండ్, న్యూజిలాండ్ బెర్త్‌లు దక్కించుకున్నాయి. బుధవారం నుంచి మొదలు కానున్న నాకౌట్ దశలో భాగంగా.. బుధవారంనాడు రాత్రి దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్ వేదికగా తొలి సెమీస్ ఆడనున్నాయి. టోర్నీలో పడుతూ లేస్తూ ఆడుతున్న కివీస్.. ఓటమన్నదే లేకుండా సెమీస్ చేరిన సఫారీలను ఏ మేరకు అడ్డుకుంటుందన్నది ఆసక్తికరం. ఈ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్‌తో పాటు తమకు ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడించిన దక్షిణాఫ్రికా.. అన్ని విభాగాల్లోనూ పటిష్ఠంగా ఉంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ సూపర్ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో అతడు 7 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 53.60 సగటుతో 268 రన్స్ చేశాడు. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినవారిలో అతడు మూడో స్థానంలో ఉన్నాడు. సఫారీ కెప్టెన్‌ను అడ్డుకోవడమే కివీస్ బౌలర్ల ముందున్న సవాల్. డికాక్ అంచనాలు అందుకోలేకపోతున్నా మూడో స్థానంలో వచ్చే రికెల్టన్ (7 మ్యాచ్‌ల్లో 228), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ వరకూ ఆ జట్టుకు దుర్భేధ్యమైన బ్యాటింగ్ లైనప్ ఉంది. వీరిలో ఏ ఒక్కరు నిలిచినా మ్యాచ్‌ను ఒంటిచేత్తో తమ వైపునకు తిప్పుకోగల సామర్థ్యం ఉన్నవాళ్లే. ఇక మార్కో యాన్సెన్ (5 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు), కార్బిన్ బాష్ (6 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు) పేస్ ఆల్‌రౌండర్లుగా ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. స్పిన్నర్ కేశవ్ మహారాజ్ రూపంలో కివీస్‌కు ముప్పు తప్పకపోవచ్చు. స్లో డెలివరీలతో ప్రత్యర్థులను కట్టడి చేస్తున్న లుంగి ఎంగిడీ (6 మ్యాచ్‌ల్లో 12 వికెట్లు), తనదైన పేస్‌తో ఆరంభంలోనే దెబ్బకొట్టే కగిసో రబాడాను నిలువరించకుంటే కివీస్‌కు తిప్పలు తప్పకపోవచ్చు.





న్యూజిలాండ్‌కు స్పిన్నర్లే ప్రధాన బలం. సూపర్-8 దశలో ఆ జట్టు మెరుగ్గా రాణించి సెమీస్ చేరగలిగిందంటే అది స్పిన్నర్ల చలవే. కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌తో పాటు మధ్య ఓవర్లలో స్లో లెఫ్టార్మ్ స్పిన్‌తో మాయ చేస్తున్న రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ సఫారీలను కట్టడిచేసేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. వీరికి తోడు ఇష్ సోధీ కూడా రాణిస్తే సఫారీ మెరుపు వీరులకు అడ్డుకట్ట వేయడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే దక్షిణాఫ్రికా టాప్-7 బ్యాటర్లలో ముగ్గురు (డికాక్, రికెల్టన్, మిల్లర్) ఎడమ చేతి వాటం బ్యాటర్లే కావడంతో లెఫ్టార్మ్ స్పిన్నర్లైన రచిన్, శాంట్నర్ వారిని ఏ మేరకు కట్టడిచేస్తారనేది ప్రశ్నార్థకం. ఈ నేపథ్యంలో సోధీ, ఫిలిప్స్ కీలకం కానున్నారు. బ్యాటింగ్ విషయానికొస్తే కివీస్‌కు ఓపెనర్లే అదిపెద్ద బలం. టిమ్ సీఫర్ట్ (6 మ్యాచ్‌ల్లో 216 రన్స్), ఫిన్ అలెన్ గనుక పవర్ ప్లేలో నిలదొక్కుకుంటే సఫారీ బౌలర్లకు కష్టమే. కివీస్‌కు కూడా సఫారీల మాదిరిగానే లోయరార్డర్ దాకా మెరుగైన బ్యాటింగ్ లైనప్ ఉంది. రచిన్, ఫిలిప్స్, చాప్‌మన్, మిచెల్, శాంట్నర్ కుదురుకుంటే భారీ స్కోర్లు బాదడం పెద్ద విషయమేమీ కాదు. న్యూజిలాండ్‌కు.. దక్షిణాఫ్రికాపై మెరుగైన రికార్డు ఉంది. ముఖ్యంగా నాకౌట్ దశలలో ఆ జట్టుదే పైచేయిగా ఉంది. 2011, 2015 వన్డే ప్రపంచకప్ క్వార్టర్స్‌లలో కివీస్ గెలిచింది. నిరుడు చాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లోనూ న్యూజిలాండ్.. 50 పరుగుల తేడాతోవిజయం సాధించింది. ఈడెన్ గార్డెన్‌లో టాస్ అత్యంత కీలకం. రాత్రి పూట ఇక్కడ మంచు కారణంగా ఫీల్డింగ్ టీమ్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు.. తమ స్కోరును డిఫెండ్ చేసుకోవడం కష్టమే. ఇటీవలే ముగిసిన భారత్, వెస్టిండీస్ మ్యాచ్ అందుకు తాజా ఉదాహరణ. అందుకే టాస్ గెలిచిన జట్టు మరో ఆలోచన లేకుండా మొదట ఫీల్డింగ్ ఎంచుకునే అవకాశాలున్నాయి.

# ముందున్నది అసలైన యుద్ధం

**మా వద్ద భారీగా ఆయుధాలున్నాయి..**

**వాటితో ఎన్నాళ్లయినా యుద్ధం చేయొచ్చు**

**ఇరాన్ దిగి వచ్చింది.. కానీ ఇప్పటికే ఆలస్యమైంది : ట్రంప్**

**ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు..**

**ఇరాన్ కొత్త రక్షణ మంత్రి మృతి!**

**టెహ్రాన్, బుషెహర్ ఎయిర్‌పోర్టుల్లో విధ్వంసం**

**.. ఒక ప్రయాణికుల విమానం ధ్వంసం**

**ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం..**

**టెల్‌అవీవ్, సెంట్రల్ ఇజ్రాయెల్‌లో విధ్వంసం**

**12కు చేరిన మృతులు..**

**సౌదీలోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడులు**

**గల్ఫ్ దేశాల్లోని ఎంబసీలను మూసివేస్తున్న అమెరికా..**

**స్వదేశానికి సిబ్బంది తరలింపు**

**ఇరాన్ సార్వభౌమత్వాన్ని**

**కాపాడుకొనేందుకు మద్దతిస్తాం: చైనా**



**దుబాయ్ , మార్చి 3:** ఇరాన్‌పై తాము ఇంకా పూర్తిస్థాయిలో దాడులు చేపట్టలేదని, యుద్ధం ఇప్పుడే మొదలైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. అసలైన దాడి ముందుందని చెప్పారు. తమ వద్ద అపరిమితంగా ఆయుధాలు పోగుపడి ఉన్నాయని, అవి ఇతర దేశాల కంటే మెరుగైనవని చెప్పారు. వాటితో ఎంతకాలమైనా విజయవంతంగా యుద్ధం చేయవచ్చని వ్యాఖ్యానించారు. తమపై దాడికి ఇరాన్ సిద్ధమైందని, దాంతో తామే ముందుగా దాడికి దిగామని పేర్కొన్నారు. సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో, తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఈ అంశంపై మాట్లాడారు. అమెరికా వద్ద మధ్యస్థాయి, ఎగువ మధ్య స్థాయి ఆయుధాలు ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అత్యాధునిక, అత్యున్నత ఆయుధాలు సరిపడా ఉన్నా, తాము కావాలనుకున్న స్థాయికి చేరలేదన్నారు. గత అధ్యక్షుడు జోబిడెన్ వందల బిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు ఇచ్చారని.. కానీ వాటి నిల్వలను పునరుద్ధరించలేదని విమర్శించారు. తాను అధ్యక్ష పదవి చేపట్టాక తిరిగి ఆయుధాల నిల్వలను పెంచానని, మిలటరీని బలోపేతం చేశానని పేర్కొన్నారు. అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపి ఇరాన్‌పై భూతల దాడులు చేసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని, కానీ ఆ అవసరం రాకపోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే అరబ్ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు అనూహ్య పరిణామమని, తనను ఆశ్చర్యపరిచిందని పేర్కొన్నారు. చర్చలు జరుపుదామని ఇరాన్ కోరుతోందని.. కానీ ఇప్పటికే చాలా ఆలస్యమైందని స్పష్టం చేశానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నాయకత్వం, వారి గగనతల రక్షణ, వైమానిక, నావికా దళాలు మొత్తం తుడిచిపెట్టుకుపోయాయని పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి తర్వాత ఇరాన్‌లోని కీలక ప్రాంతాలపై అమెరికా, ఇజ్రాయెల్ విరుచుకుపడ్డాయి. మంగళవారం మధ్యాహ్నం, సాయంత్రం కూడా యుద్ధ విమానాలతో దాడులు చేశాయి. రాజధాని టెహ్రాన్‌లో వరుసగా పేలుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఎంఘెలాబ్ స్క్వేర్ ప్రాంతంలోని ప్రభుత్వ భవనాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. ఆ భవనాలకు సమీపంలోని సాధారణ ప్రజల నివాసాలు కూడా ధ్వంసమయ్యాయని స్థానిక మీడియా తెలిపింది. ఇక్కడి ప్రపంచ వారసత్వ కట్టడమైన ప్రముఖ గొలెస్తాన్ ప్యాలెస్ పూర్తిగా దెబ్బతిన్నది. ఇక ఇరాన్‌లోని కెర్మన్ ఎయిర్‌బేస్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో దాడిచేసి ధ్వంసం చేసింది. ఈ ఘటనలో 13 మంది ఇరాన్ సైనికులు మృతి చెందారు. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయం, బుషెహర్ రేవు పట్టణంలోని ఎయిర్‌పోర్టుపై అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేశాయి. బుషెహర్‌లో ఒక ప్రయాణికుల విమానం ధ్వంసమైంది. ఆ ప్రాంతానికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే అణు విద్యుత్ ప్లాంట్ ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తంగా యూఎస్–ఇజ్రాయెల్ దాడుల్లో మృతిచెందినవారి సంఖ్య 787కు చేరినట్టు రెడ్ క్రిసెంట్ సొసైటీ వెల్లడించింది. ఇరాన్ నూతన రక్షణ మంత్రి సయ్యద్ మాజిద్ ఎబ్ అల్ రెజా తమ వైమానిక దాడుల్లో మరణించారని ఇజ్రాయెల్ మీడియా కథనాలు ప్రసారం చేసింది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో రక్షణ మంత్రి అమీర్ నసీర్‌జాదే మరణించిన నేపథ్యంలో.. మాజిద్ అల్ రెజా సోమవారమే రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. అయితే మాజిద్ అల్ రెజా మృతి అంశంపై ఇరాన్ నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయంపై రెండు ఇరాన్ డ్రోన్ దాడులు జరిగాయి. పేలుళ్లు జరిగి, మంటలు చెలరేగాయి. దీనితో ఎంబసీని అమెరికా మూసివేసింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇప్పటికే డ్రోన్ దాడి జరగడం, ఇరాన్ దాడులను విస్తృతం చేస్తుండటంతో.. సౌదీతోపాటు కువైట్, బహ్రెయిన్, ఇరాక్, ఖతార్, జోర్డాన్ రాయబార కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేయాలని అమెరికా నిర్ణయించింది. ఎంబసీలలోని అత్యవసరమైన సిబ్బంది మినహా మిగతా అందరినీ ఖాళీ చేయించి అమెరికాకు తరలిస్తోంది. మరోవైపు పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతంలోని దేశాల్లో ఉన్న అమెరికన్లు వెంటనే వెళ్లిపోవాలని సూచించింది. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం స్వల్పంగా ధ్వంసమైందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) సోమవారం ప్రకటించింది. భూగర్భంలో ప్రధాన కేంద్రానికి వెళ్లే మార్గం, భవనాలు మాత్రమే దెబ్బతిన్నాయని.. ప్రస్తుతం నతాంజ్ కేంద్రం ఎటువంటి రేడియోధార్మికత లీక్ కావడం లేదని పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు చైనా మద్దతు ప్రకటించింది. ఇరాన్, చైనా విదేశాంగ మంత్రులు అబ్బాస్ అరాగ్చి, వాంగ్ యి మంగళవారం ఫోన్‌లో చర్చలు జరిపారు. అనంతరం వాంగ్ యి మీడియాతో మాట్లాడారు. ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, భద్రతను, ప్రాంతీయ సమగ్రత, చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి చైనా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇరాన్‌లో మిలిటరీ ఆపరేషన్లను వెంటనే నిలిపేయాలని అమెరికా, ఇజ్రాయెల్‌లకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, "పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉపశమించేలా అధ్యక్షుడు పుతిన్ ప్రయత్నిస్తున్నారు. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నేతలతో ఫోన్‌లో మాట్లాడారు" అని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఇరాన్ అటు ఇజ్రాయెల్‌తోపాటు ఇటు అరబ్ గల్ఫ్ దేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది.

మంగళవారం సౌదీ రియాద్‌లోని అమెరికా ఎంబసీపై, ఇరాక్‌లోని ఎర్బిల్‌లో ఉన్న అమెరికా మిలటరీ స్థావరంపై డ్రోన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడిలో ఎయిర్‌బేస్ మెయిన్ కమాండ్ భవనం ధ్వంసమైంది. ఖతార్‌లోని దోహాలో మంగళవారం రాత్రి భారీస్థాయిలో పేలుళ్లు వినిపించాయి. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్‌లో మృతుల సంఖ్య 12కు పెరిగింది. సెంట్రల్ ఇజ్రాయెల్, టెల్ అవీవ్‌లో పలు చోట్ల మంగళవారం ఇరాన్ క్షిపణులు విధ్వంసం సృష్టించాయి. 31 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన అమెరికా సైనికుల సంఖ్య ఆరుకు పెరిగింది.

## ఆసుపత్రిలో చోరీ కేసును ఛేదించిన మియాపూర్ పోలీసులు

**- 7 తులాల బంగారం రికవరీ**

**వాస్తవం : శేరిలింగంపల్లి మార్చి 3:** మదీనగూడలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న మహిళను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ శివాజీ నగర్‌కు చెందిన జె. దుర్గ (45) అనే మహిళ అదే ఆసుపత్రిలో హౌజ్ కీపింగ్ సిబ్బందిగా పని చేస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. గత నెల ఫిబ్రవరి 25న, చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌కు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆమె ఎస్ఐసీయూలో ఉండగా, ఆయన గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో నిందితురాలు కేవలం ఐదు నిమిషాల వ్యవధిలో (రాత్రి 8:51 నుండి 8:56 మధ్య) లోపలికి ప్రవేశించి, బ్యాగులో భద్రపరిచిన 3 తులాల గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులతో పాటు 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు ఉదయం బాధితుడు తన వస్తువులు పోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు, డీఐ రమేష్ నాయుడు నేతృత్వంలో ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత భద్రతా సిబ్బందికి తన సంచిని చూపించకుండా తనిఖీల నుండి తప్పించుకోవడం కెమెరాలో రికార్డ్ అయ్యింది. సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆమె నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించింది.నిందితురాలి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు 2.5



తులాల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించి, బాధితులకు న్యాయం చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రజలు, ఆసుపత్రి యాజమాన్యాలకు సూచనలు...**

**ఆసుపత్రులకు వచ్చేటప్పుడు విలువైన ఆభరణాలు, భారీ నగదు వెంట తీసుకురావద్దు.**

**ఆసుపత్రి యాజమాన్యాలు తమ సిబ్బందిపై నిఘా ఉంచాలన్నారు.**

**సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.**

**ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.**

## 13న సమ్మె నోటీసు ఇస్తాం

**ఆర్టీసీ జేఏసీ**



**హైదరాబాద్ , మార్చి 3 :** ఎన్నికల హామీల అమలుతోపాటు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై తక్షణం ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 13న సమ్మె నోటీసు ఇస్తామని టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. ముషీరాబాద్‌లోని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం జేఏసీ సమావేశమైంది. గత నెల 24న తాము చేపట్టిన 'చలో సచివాలయం' కార్యక్రమంలో కార్మికుల ఆక్రందనలు, కష్టాలు చూశాకైనా సర్కారు స్పందిస్తుందన్న నమ్మకం ఉందని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి పేర్కొన్నారు. మరో పది రోజుల్లో తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల స్థానంలో ఆర్టీసీ బస్సులు ప్రవేశ పెట్టాలని, ప్రైవేటు బస్సులకు ఆర్టీసీ డిపో స్థలాలు ఇవ్వరాదని వారు పేర్కొన్నారు. కార్మికులు సమ్మెకు వెళ్లకుండా నిలువరించాల్సిన బాధ్యత సర్కారుపై ఉందని, తమను దూరం చేసుకోవద్దని జేఏసీ నేతలు వెంకన్న, థామస్ రెడ్డి తెలిపారు.